TGTEL/26/A5513

వార్తా దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 68 | 06 శుక్రవారం నవంబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

"కాంగ్రెస్ ఎంపీల సంఖ్య పెరగాలంటే ఇలా చేయాలి"..

రాహుల్‌కు కేంద్రమంత్రి 7 సలహాలు!

- విదేశీ పర్యటనలు తగ్గించి భారత్‌లో ఎక్కువ సమయం గడపాలని హితవు
- సీనియర్లను గౌరవించాలని, భారత్ వ్యతిరేక వ్యక్తులకు దూరంగా ఉండాలని సూచన
- పార్లమెంటు చర్చల్లో కాంగ్రెస్ ఎంపీలు పాల్గొనాలని సూచన
- రాజ్యాంగ సంస్థలను గౌరవించి కుటుంబ రాజకీయాలకు ముగింపు పలకాలన్న మంత్రి
- మోదీతో బహిరంగ చర్చకు రాహుల్ సవాల్ విసరడంతో ముదిరిన మాటల యుద్ధం

తెలంగాణలో ఐదు పట్టణ ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం..

రూ.873 కోట్లు విడుదల...

వార్త దిపీక న్యూస్ ::

తెలంగాణలో పట్టణ మౌ లిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభు త్వం మరో ఐదు ప్రాజెక్టులకు ఆమో దం తెలిపింది. అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద రూ.3,892.38 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టులకు రూ.873.49 కోట్ల సాయాన్ని మం జూరు చేసింది. ఢిల్లీలో మంగళవారం కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఆ ధ్వర్యంలో జరిగిన నాలుగో నేషనల్ అ పెక్స్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఆమోదం పొందిన ప్రా జెక్టుల్లో హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతానికి గోదావరి తాగునీటి సరఫ రా రెండో, మూడో దశలు, గ్రేటర్ వరంగల్ వరదనీటి డ్రైనేజీ వ్యవస్థ, వరంగల్ కోట కందకం పునరుద్ధరణ, హనుమకొండ సీబీడీ అభివృద్ధి, అలంపూర్ స మగ్ర వారసత్వ, పర్యాటక, పట్టణ పునరుజ్జీవన ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా 2035 వరకు ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో విలీనమైన 27 స్థానిక సంస్థలతో పాటు 174లక్షల మందికి తాగునీరు అందించనున్నారు.



అయ్యప్ప సొసైటీపై సర్వే చేయాలి

రేవంత్ సర్కారుకు కవిత నెల రోజుల డెడ్‌లైన్

- అయ్యప్ప సొసైటీ అక్రమ కట్టడాలపై సర్వేకు కవిత డిమాండ్
- కాంగ్రెస్ వచ్చాక 750 అక్రమ నిర్మాణాలు జరిగాయని ఆరోపణ
- సీఎం సోదరులే డబ్బులు దండుకుంటున్నారని వ్యాఖ్య



హైదరాబాద్‌లోని ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇందుకోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నెల రోజుల గడువు ఇస్తున్నామని, లేదంటే తమ పార్టీ కార్యకర్తలే అక్రమ కట్టడాలకు 'రెడ్ మార్క్' వేస్తారని హెచ్చరించారు. హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

...మిగతా 2 లో...

'ఆర్ఆర్ ట్యాక్స్' నిజమే అయితే చర్యలేవి?

మోదీ, షాలకు కేటీఆర్ ప్రశ్న

- ఆర్ఆర్ ట్యాక్స్‌పై కేటీఆర్ మరోసారి విమర్శలు
- చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారని ఆరోపణ
- బిల్డర్లు, డెవలపర్లకు విషయం తెలుసన్న కేటీఆర్
- విమర్శలు చేస్తున్న కేంద్రం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్న
- బీజేపీ-కాంగ్రెస్ మధ్య అవగాహన ఉందని ఆరోపణ



బీసీ సంఘాలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్...

ఆత్మగౌరవ భవనాలకు భారీగా నిధులు

- హైదరాబాద్‌లో 38 బీసీ కుల సంఘాల భవనాలకు నిధులు
- ఆత్మగౌరవ భవనాల నిర్మాణం కోసం రూ. 88.50 కోట్లు మంజూరు
- ఏడాదిలోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం
- భూములు వెనక్కి తీసుకుంటారనే ప్రచారంలో నిజం లేదని స్పష్టీకరణ
- నిర్మాణాల్లో జాప్యం జరిగితే సంఘాలదే బాధ్యత అని మంత్రి పొన్నం హెచ్చరిక

వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమం దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో 38 బీసీ కుల సంఘాల కోసం 'ఆత్మగౌరవ భవనాల' నిర్మాణానికి రూ. 88.50 కోట్లు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ కుల సంఘాల ప్రతినిధులకు ప్రభుత్వ ఉత్తర్వుల (జీవో) పత్రాలను అందజేశారు.



...మిగతా 2 లో...

పార్లమెంటుకు రండి చర్చిద్దాం..

రాహుల్‌కు అమిత్ షా సవాల్!

- పార్లమెంటులో చర్చకు రావాలని రాహుల్‌కు అమిత్ షా సవాల్
- ఎస్ఐఆర్‌పై ప్రత్యేక సమావేశాలకు సిద్ధమని ప్రకటన
- ఎస్ఐఆర్ జరగక ముందు కూడా ఎన్నికల్లో ఓడిపోయారంటూ విమర్శ
- పార్లమెంటును అడ్డుకుంటున్నారని కాంగ్రెస్‌పై ఆరోపణ
- రాహుల్ విదేశీ పర్యటనల వివరాలు వెల్లడించాలని డిమాండ్

ప్రధాని నరేంద్ర మోదీతో చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సవాల్ విసరడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. వీధుల్లో కాకుండా పార్లమెంటులో చర్చకు రావాలని సూచించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై చర్చిం చేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. హర్యానాలోని కర్నాల్‌లో గురువారం జరిగిన బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడుతూ.. ప్రధాని మోదీతో చర్చ కావాలంటే ఆయనకు లేఖ రాయాలని రాహుల్‌కు సూచించారు. ఎస్ఐఆర్‌పై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామని, పార్లమెంటుకు వచ్చి తన వాదనలు వినిపించాలని సవాల్ విసిరారు.దేశ వ్యతిరేకులు ఎవరు? విదేశీ శక్తులతో సంబంధాలు ఎవరికి ఉన్నాయి? ఆ సంబంధాల స్వరూపం ఏంటి? అనే అంశాలపై ప్రధాని మోదీతో బహిరంగ చర్చకు సిద్ధమంటూ రాహుల్ గాంధీ నవంబర్ 3న మరోసారి సవాల్ విసిరారు. ఎక్కడైనా, ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధమని ఎక్స్‌లో పోస్టు చేశారు. మీడియా, దేశ యువత సమక్షంలో ఈ చర్చ జరగాలని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్ఐఆర్‌ను వ్యతిరేకించడాన్ని అమిత్ షా తప్పుబట్టారు. 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఎస్ఐఆర్ జరగలేదని, అయినా కాంగ్రెస్ ఓటమి పాలైందని వ్యాఖ్యానించారు....మిగతా 2 లో...

అమెరికాతో డీల్‌పై భారత్ ఆచితూచి అడుగులు..

కలిసిరానున్న ఎన్నికల ఫలితాలు!

- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై భారత్‌కు తగ్గిన తొందర
- రిపబ్లికన్లకు పట్టు తగ్గడంతో సుంకాల విషయంలో కలిసి రావొచ్చని అంచనా



- ఈ పరిణామం భారత ఆర్థిక వ్యవస్థకు సానుకూలమన్న ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్

అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలన్న భారత్ తొందర తగ్గిందని ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ తాజా నివేదిక వెల్లడించింది. అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లు కాంగ్రెస్‌పై ఎఆకస్మిక ఒత్తిళ్లు తగ్గే అవకాశం ఉందని పేర్కొంది. ఈ పరిణామం భారత ఆర్థిక వ్యవస్థకు సానుకూలమని తెలిపింది.అమెరికా గతంలో ప్రకటించిన 18 శాతం సుంకాల విధానం అమల్లోకి రాలేదు. ప్రస్తుతం భారత వస్తువులపై 10 శాతం సెక్షన్ 301 సుంకం మాత్రమే అమలవుతోందని నివేదిక వివరించింది. అంతేకాకుండా, అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం (ఐఈఈపీఏ) ద్వారా ట్రంప్‌కు ఉన్న ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం కూడా తగ్గిందని పేర్కొంది. ఇకపై అదనపు సుంకాలు విధించాలంటే సెక్షన్ 301, 232 కింద విచారణలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపింది. ...మిగతా 2 లో...

TGTEL/26/A5513
వార్తదీపిక

ట్రంప్‌కు మధ్యంతర షాక్.. 2028 అధ్యక్ష ఎన్నికలపై జేడీ వాన్స్ కన్ను?

మొదటిపేజీ తరువాయి

ఈ సంక్షోభ సమయంలో అంతర్గత విమర్శలకు బదులు, ఓటమికి గల కారణాలపై నిజాయతీగా సమీక్షించుకోవాలని వాన్స్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇరాన్ వివాదానికి దౌత్యపరమైన పరిష్కారం కనుగొనాలని, వలస విధానంలో మార్పులు తీసుకురావాలని ఆయన సూచించారు.మరోవైపు, వైట్ హౌస్‌లో మీడియాతో మాట్లాడిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. వాన్స్ ప్రకటన "మంచిదే" అని వ్యాఖ్యానించారు. అయితే, 2028లో వాన్స్ అధ్యక్ష పదవికి పోటీ చేస్తారా? అనే ప్రశ్నకు ఆయన స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. "ఏం జరుగుతుందో చూద్దాం. ఎవరు పోటీ చేస్తారో? ఇప్పుడే చెప్పలేం. బహుశా ఆయన పోటీ చేయకపోవచ్చు" అంటూ దాటవేశారు. ఇంధన ధరల పెరుగుదలకు, ఎన్నికల ఓటమికి యుద్ధం ఒక కారణమని ట్రంప్ అంగీకరించినప్పటికీ, తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిశాంటిస్ కూడా ఈ చర్చలో గొంతు కలిపారు. కొన్ని ప్రాంతాల్లో పార్టీకి ఇది "వినాశకరమైన పరిణామం" లాంటిదని, తిరిగి మద్దతు కూడగట్టుకోవాలంటే మెరుగైన పాలన అందించాలని నొక్కిచెప్పారు. మాజీ గవర్నర్ నిక్కీ హేలీ సైతం, రిపబ్లికన్లు బాధ్యత వహించి ఓటర్ల ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ ఫలితాల తర్వాత, 2028 ప్రెసిడెన్షియల్ నామినేషన్ కోసం జేడీ వాన్స్ అవకాశాలు తగ్గుముఖం పడుతున్నాయని, రాన్ డిశాంటిస్ వంటి నేతల గ్రాఫ్ పెరుగుతోందని పొలిటికల్ మార్కెట్లు అంచనా వేస్తున్నాయి. ట్రంప్ పదవీకాలం ముగిసే వరకు కాంగ్రెస్‌పై డెమోక్రాట్ల నియంత్రణ ఉండనున్న నేపథ్యంలో, రిపబ్లికన్ పార్టీలో నాయకత్వం, భవిష్యత్ వ్యూహాలపై ఈ చర్చ మరింత ముదిరే అవకాశం కనిపిస్తోంది.

అయ్యప్ప సొసైటీపై సర్వే చేయాలి

రేవంత్ సర్కారుకు కవిత నెల రోజుల డెడ్‌లైన్

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అయ్యప్ప సొసైటీలో సుమారు 750 అక్రమ నిర్మాణాలు జరిగాయని కవిత ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులే దగ్గరుండి పర్మిషన్లు ఇప్పించి డబ్బులు దండుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. భూములు, టీడీఆర్ అక్రమ దందాలు తప్ప సీఎం రేవంత్‌కు మరేమీ కనిపించడం లేదని ఆమె విమర్శించారు. ఈ వ్యవహారంలో సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.అయ్యప్ప సొసైటీలో రిజిస్ట్రేషన్లు జరగవని, అక్కడ ఇళ్లు కొనుగోలు చేసి ప్రజలు నష్టపోవద్దని కవిత సూచించారు. గురుకుల ట్రస్ట్ భూములపై గతంలో తాము ఎన్నో ఉద్యమాలు చేశామని గుర్తుచేశారు. ఇదే సొసైటీలో నారాయణ, చైతన్య వంటి విద్యాసంస్థలు కూడా ఉన్నాయని ఆమె తెలిపారు. కేంద్ర మంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటనపైనా కవిత స్పందిస్తూ, ఆయన కేవలం రాజకీయాలు మాట్లాడి వెళ్లారని, రాష్ట్రంలోని కరవు పరిస్థితులపై స్పందించలేదని విమర్శించారు.

గంగాధర మండల దస్తావేజు లేఖరుల సంఘం నూతన కార్యవర్గం ఏక గ్రీవ ఎన్నిక

వార్త దిపీక న్యూస్ :

కరీంనగర్ జిల్లా గంగాధర మండల దస్తావేజు లేఖరుల సంఘం ఎన్నికలు సీనియర్ రైటర్లు తోట చంద్రయ్య, తాళ్ల అంజయ్య, గంట కిషన్ గార్ల ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా నిర్వహించారు.ఈ ఎన్నికల్లో నూతన అధ్యక్షులుగా చిన్నోజుల మునీందర్, ఉపాధ్యక్షులుగా బొద్దుల ప్రతాప్, ప్రధాన కార్యదర్శిగా తాండ్ర రమేష్, కోశాధికారిగా గంగాధర రాజశేఖర్, ఈసీ మెంబర్లుగా ఇప్పలపల్లి రమణ, తాళ్ల సుధాకర్, బొంగొని శ్రీముఖ విజయం సాధించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మునీందర్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘ సభ్యుల సంక్షేమం కోసం, సంఘ అభివృద్ధి కోసం అందరితో కలిసి పని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర మండల దస్తావేజు లేఖరులు పాల్గొన్నారు.



'ఆర్ఆర్ ట్యాక్స్' నిజమే అయితే చర్యలేవి?

మోదీ, షాలకు కేటీఆర్ ప్రశ్న

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాజకీయాల్లో 'ఆర్ఆర్ ట్యాక్స్' వ్యవహారాన్ని మరోసారి తెరపైకి తెచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ అగ్రనేతలు ఆరోపణలు చేస్తున్నారే తప్ప చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను ప్రశ్నించారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రతిసారీ విమర్శలు చేయడం మినహా కేంద్రం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. తన ఎక్స్ పోస్టులో కేటీఆర్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో ఏ బిల్డర్‌ను, డెవలపర్‌ను అడిగినా 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్ల గురించి చెబుతారని పేర్కొన్నారు. చదరపు అడుగుకు రూ.200 చొప్పున వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు నిజం కాదా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఈ విషయం అందరికీ తెలిసినప్పుడు కేంద్రంలోని బీజేపీ పెద్దలకు తెలియదా అని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ కలిసి 'ఆర్ఆర్ ట్యాక్స్' పేరుతో కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ప్రధాని మోదీ, అమిత్ షా ఆరోపిస్తున్నారని కేటీఆర్ అన్నారు. అలాంటప్పుడు ఆ వసూళ్లను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు తరచూ వస్తున్న మోదీ, అమిత్ షాలు ఈ అంశంపై బహిరంగంగా విమర్శలు చేయడం తప్ప, తదుపరి చర్యలు తీసుకోవడం లేదని వ్యాఖ్యానించారు. ఆర్ఆర్ ట్యాక్స్ వ్యవహారంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య అంతర్గత అవగాహన ఉందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై చర్యలకు ముందుకు రావడం లేదని విమర్శించారు. ఆరోపణలు చేయడం, రాజకీయంగా విమర్శలు గుప్పించడం తప్ప ఆ వసూళ్లపై విచారణ జరిపించేందుకు బీజేపీ నేతలు చొరవ చూపడం లేదని అన్నారు. 'ఆర్ఆర్ ట్యాక్స్' అంశంపై ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ ఆరోపణలను తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం ఖండించింది. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఈ అంశం రాజకీయ విమర్శలకు కేంద్రంగా మారింది. అయితే చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారన్న కేటీఆర్ ఆరోపణపై స్వతంత్రంగా నిర్ధారితమైన ఆధారాలు ఈ కథనంలో ప్రస్తావించలేదు.

బీసీ సంఘాలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్...

ఆత్మగౌరవ భవనాలకు భారీగా నిధులు

మొదటిపేజీ తరువాయి

అన్ని కులాల సామాజిక, సాంస్కృతిక, విద్యాభివృద్ధి లక్ష్యంగా ఈ భవనాల నిర్మాణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. గతంలో భూములు కేటాయించినప్పటికీ, కొన్ని పరిపాలనా, సాంకేతిక కారణాల వల్ల నిర్మాణాలు ముందుకు సాగలేదని గుర్తుచేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) సహకారంతో ఇప్పుడు ఆ అడ్డంకులన్నీ తొలగిపోయాయని చెప్పారు. స్థలాలను 'రెడీ-టు-కన్‌స్ట్రక్ట్' పద్ధతిలో లేఅవుట్లతో అభివృద్ధి చేశామని, ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసినందున కుల సంఘాలు తక్షణమే నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు.సంవత్సరంలోగా ఈ భవనాల నిర్మాణాలు పూర్తి చేసి బీసీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. నిర్మాణాలకు అవసరమైన అన్ని అనుమతులను ఇంజనీరింగ్ విభాగం, హెచ్ఎండీఏ సమన్వయంతో 'సింగిల్ విండో' విధానంలో జాప్యం లేకుండా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణాల పురోగతిపై బీసీ సంక్షేమ శాఖ ప్రతినెలా సమీక్ష నిర్వహిస్తుందని తెలిపారు.బీసీ కుల సంఘాలకు కేటాయించిన స్థాట్లను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందంటూ వస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని పొన్నం ప్రభాకర్ తేల్చిచెప్పారు. ఈ భూములు బలహీన వర్గాల ఆస్తులని, వాటిని ఏ ప్రభుత్వం వెనక్కి తీసుకోదని భరోసా ఇచ్చారు. కేటాయించిన నిధులతో నిర్ణీత సమయంలోగా భవనాలను పూర్తి చేయాల్సిన బాధ్యత ఆయా సంఘాలపై ఉందని, జాప్యం జరిగితే సంఘాల ప్రతినిధులనే జవాబుదారీ చేస్తామని హెచ్చరించారు.అన్ని బీసీ కుల సంఘాలు సమావేశాలు, జయంతులు, ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా హైదరాబాద్‌లో ఐదు ఎకరాల స్థలంలో ఒక సమగ్ర 'బీసీ భవన్' నిర్మించాలనే ప్రతిపాదనను కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రస్తావించారు.

అమెరికాతో డీల్‌పై భారత్ ఆచితూచి అడుగులు..

కలిసిరానున్న ఎన్నికల ఫలితాలు!

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రక్రియకు ఎక్కువ సమయం పడుతుంది. దీంతో భారత్‌కు అకస్మాత్తుగా సుంకాల షాక్ తగిలే ప్రమాదం తగ్గుతుందని అంచనా వేసింది.అయితే వాణిజ్య రంగంలో అనిశ్చితి పూర్తిగా తొలగిపోలేదని నివేదిక హెచ్చరించింది. ఫార్మా, ఎలక్ట్రానిక్స్ రంగాలపై సెక్షన్ 232 కింద అదనపు సుంకాలు విధించే ప్రమాదం ఉందని పేర్కొంది. రష్యా, ఇరాన్‌తో దౌత్య సంబంధాల్లో ప్రతికూల పరిణామాలు ఎదురైతే.. భారత్ చమురు దిగుమతులపై మళ్లీ ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని తెలిపింది. 2028 ఎన్నికలకు ముందు వినియోగదారులకు ధరల ఉపశమనం కల్పించాల్సిన రాజకీయ అవసరం ట్రంప్‌పై ఉంటుందని విశ్లేషించింది.మరోవైపు అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గడం భారత్‌కు ఊరటనిస్తోంది. అక్టోబర్ 2026లో నమోదైన గరిష్ఠ స్థాయిలతో పోలిస్తే బ్రెంట్ క్రూడ్ ధర 19 శాతం తగ్గి బ్యారెల్‌కు 95 డాలర్లకు చేరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భారత్ చమురు దిగుమతుల బిల్లు 24 శాతం పెరిగింది. ఈ నేపథ్యంలో ధరల తగ్గుదల విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించనుంది.చమురు ధరలు తగ్గడం, డాలర్ బలహీనపడటం రూపాయి స్థిరత్వానికి దోహదపడతాయని నివేదిక పేర్కొంది. అయితే ఆర్బీఐ వద్ద 239 బిలియన్ డాలర్ల ఫార్వర్డ్ డాలర్ బాధ్యతలు ఉండటంతో రూపాయి మరింత బలపడటానికి పరిమితులు ఉండొచ్చని అంచనా వేసింది. మరోవైపు అమెరికాలో ద్రవ్యోల్బణం అధికంగానే కొనసాగితే వడ్డీ రేట్లు త్వరగా తగ్గకపోవచ్చని తెలిపింది. దీంతో ఆర్బీఐ అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుందని నివేదిక వివరించింది.

పార్లమెంటుకు రండి చర్చిద్దాం..

రాహుల్‌కు అమిత్ షా సవాల్!

మొదటిపేజీ తరువాయి

హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లోనూ ఎస్ఐఆర్ లేదని, అయినప్పటికీ కాంగ్రెస్‌కు ఓటమి తప్పలేదని అన్నారు. పార్లమెంటు సమావేశాలను సజావుగా సాగనివ్వకుండా.. బయట సభలు, ఆందోళనలతో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించారు.వీధుల్లో జనాన్ని సమీకరించి ఆందోళనలు కొనసాగిస్తే బీజేపీ కార్యకర్తలు తగిన సమాధానం చెబుతారని షా హెచ్చరించారు. దేశ ప్రజలు రాహుల్ గాంధీని, కాంగ్రెస్‌ను పదేపదే తిరస్కరిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో నిర్వహించిన సభకు దేశవ్యాప్తంగా 10 లక్షల మందిని పిలిచామని కాంగ్రెస్ చెప్పిందని, అయితే సభా ప్రాంగణం సామర్థ్యం 70 వేల మందేనని, అందులోనూ సగం ఖాళీగా ఉందని ఎద్దేవా చేశారు.ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల వివరాలను కూడా ప్రజలకు వెల్లడించాలని అమిత్ షా డిమాండ్ చేశారు. ఆ వివరాలు తెలుసుకునే హక్కు దేశ ప్రజలకు ఉందని వ్యాఖ్యానించారు.

"కాంగ్రెస్ ఎంపీల సంఖ్య పెరగాలంటే ఇలా చేయాలి"..

రాహుల్‌కు కేంద్రమంత్రి 7 సలహాలు!

మొదటిపేజీ తరువాయి

లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోదీతో బహిరంగ చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సవాల్ విసురుతుంటే.. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తనదైన శైలిలో స్పందించారు. కాంగ్రెస్‌కు పార్లమెంటులో మరిన్ని స్థానాలు కావాలంటే రాహుల్‌గాంధీ ఏడు విషయాల్లో మార్పులు చేసుకోవాలని సూచించారు. తరచూ రహస్యంగా విదేశీ పర్యటనలకు వెళ్లడం మానుకోవాలని, సీనియర్లను గౌరవించాలని హితవు పలికారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పెట్టారు.రాహుల్‌గాంధీ తరచూ విదేశీ పర్యటనలకు వెళ్లకుండా భారత్‌లో ఎక్కువ సమయం గడపాలని రిజిజు సూచించారు. సీనియర్ నేతలను గౌరవిస్తూ వారి అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవాలన్నారు. భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించే వ్యక్తులను కలవకూడదని, వారి ఎజెండాను ప్రోత్సహించకూడదని పేర్కొన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్, ప్రధాని మోదీపై వ్యతిరేకత తగ్గించుకోవాలని సూచించారు. బీజేపీని రాజకీయ ప్రత్యర్థిగా చూడాలే తప్ప శత్రువుగా భావించకూడదన్నారు.పార్లమెంటు కార్యకలాపాలను మరింత సీరియస్‌గా తీసుకోవాలని, కాంగ్రెస్ ఎంపీలకు చర్చల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని, రాజ్యాంగబద్ధ సంస్థలను గౌరవించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయాలని, కుటుంబ రాజకీయాలకు ముగింపు పలకాలని ఏడో సూచనగా పేర్కొన్నారు.అంతకుముందు పార్లమెంటులో విపక్ష సభ్యులు వాకౌట్ చేసిన పాత వీడియోను రిజిజు ఎక్స్‌లో పంచుకున్నారు. చర్చలు, వాదోపవాదాల కోసమే పార్లమెంటు ఉందని పేర్కొన్నారు. చర్చల్లో పాల్గొనడానికి ఇష్టపడనివారే ఇప్పుడు బహిరంగ చర్చ గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. . దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీవ్రంగా స్పందించారు. అంతకుముందు కూడా ప్రతిపక్షాన్ని దేశ వ్యతిరేక శక్తులుగా చిత్రీకరిస్తున్నారంటూ మోదీపై రాహుల్ విమర్శలు చేశారు. ఈ క్రమంలో ఇరుపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.

యూనివర్సిటీ పీజీ కళాశాలలో జిల్లాస్థాయి వికాసత్ భారత్.

వార్త దిపీక న్యూస్ ::





స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల గోదావరిఖనిలో కేంద్ర కేంద్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మరియు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వికసిత భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఒకే దేశం ఒక ఎన్నిక అనే అంశంపై పెద్దపల్లి జిల్లా స్థాయి వక్తృత పోటీలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహం కాళి స్వామి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని మరియు యువత రాజకీయాలలోకి రావాలని నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన అధికారి తిరుపతి రెడ్డి విశిష్ట అతిథిగా హాజరై యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తమ బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు మై భారత్ సంస్థ ద్వారా యువతలో నైపుణ్యత అభివృద్ధి చేస్తున్నామని యువత కోసం వివిధ రకాల క్రీడలు సాంస్కృతిక కార్యకలాపాలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సూచించారు ఈ కార్యక్రమానికి పీజీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రిన్సిపల్ డాక్టర్ వై ప్రసాద్ మాట్లాడుతూ యూత్ పార్లమెంట్ కార్యక్రమం ద్వారా యువత అవకాశాలను అందుకొచ్చుకోవాలని మరియు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు విజయ కళాశాల ఎన్ఎస్ఎస్పిఓ డాక్టర్ చెరుకురాయి మాట్లాడుతూ యువత సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు పెద్దపల్లి జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ వక్తృత్వ పోటీలో యూనివర్సిటీ పీజీ కళాశాలకు చెందిన మొదటి స్థానాన్ని మరియు జేఎన్టీయూ మంథని కి చెందిన శివ సాయి రెండవ స్థానాన్ని గాయత్రి డిగ్రీ కళాశాలకు చెందిన హరిప్రియ మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నారు ఈ ముగ్గురు విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరిగే వికసిద్భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొననున్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య మరియు కార్పొరేటర్లు మై భారత్ ప్రోగ్రాం అధికారి కిరణ్ పీజీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ వై ప్రసాద్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ చెరుకు రవి డాక్టర్ సుధా డాక్టర్ అంబికా డాక్టర్ రఘుపతి శ్యాం ప్రసాద్ జ్యోతి డాక్టర్ సతీష్ ఉదయ్ కిరణ్ రవీందర్ డాక్టర్ ఉపేందర్ వివిధ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

కాళ్లకల్‌లో ఎక్సైజ్ శాఖ మెరుపు దాడులు

956 గ్రాముల ఎండు గంజాయి పట్టివేత..

బీహార్‌కు చెందిన యువకుడు అరెస్ట్

పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.60 వేలు

వార్త దిపీక న్యూస్ :



మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామ పరిధిలోని కేఎల్ఆర్ గ్రీన్ వెంచర్‌లో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి భారీ మొత్తంలో ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో బీహార్ రాష్ట్రానికి చెందిన జ్యోతిష్ కుమార్ (22) వద్ద 956 గ్రాముల ఎండు గంజాయిని గుర్తించి పట్టుకున్నట్లు ఎక్సైజ్ శాఖ డీటీఎఫ్ సీఐ జె. గోపాల్ వెల్లడించారు.ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ చంద్రయ్య గౌడ్, సూపరింటెండెంట్ ఎల్. నరసింహారెడ్డి ఆదేశాల మేరకు డీటీఎఫ్ సీఐ జె. గోపాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం కాళ్లకల్‌లోని కేఎల్ఆర్ గ్రీన్ వెంచర్‌లో తనిఖీలు చేపట్టింది. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా ఉన్న జ్యోతిష్ కుమార్‌ను తనిఖీ చేయగా అతని వద్ద 956 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైనట్లు అధికారులు తెలిపారు.స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.60 వేల వరకు ఉంటుందని సీఐ గోపాల్ పేర్కొన్నారు. నిషేధిత మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ నిరంతరం నిఘా కొనసాగిస్తోందని, ఎక్కడైనా గంజాయి వంటి మాదకద్రవ్యాల సమాచారం అందితే వెంటనే అధికారులకు తెలియజేయాలని ఆయన సూచించారు.పట్టుబడిన జ్యోతిష్ కుమార్‌తో పాటు స్వాధీనం చేసుకున్న ఎండు గంజాయిని తదుపరి చర్యల నిమిత్తం నర్సాపూర్ ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయానికి అప్పగించినట్లు అధికారులు వివరించారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ శాఖ సిబ్బంది పుండరీకం, వహీద్, ప్రవంతి, షాహిద్ తదితరులు పాల్గొన్నారు. యువత భవిష్యత్తును దెబ్బతీసే మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాల నియంత్రణకు ఎక్సైజ్ శాఖ తనిఖీలు, నిఘా చర్యలను కొనసాగిస్తోందని అధికారులు తెలిపారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

కాంగ్రెస్ పాలనలో రైతులు ఇబ్బందులు

అవకతవకలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

బోనస్ బకాయిలను వెంటనే చెల్లించాలి

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి, నవంబర్ 5, వార్త దీపిక న్యూస్ :

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధికారులకు సూచించారు. రైతులు ఎంతో కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని స్పష్టం చేశారు. మండలంలోని కులాబ్‌గుర్, కొత్లాపూర్ గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు ఇప్పటికే అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, పంట కొనుగోళ్ల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రతి క్వింటాల్ సన్నధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన రూ. 500 బోనస్‌ను అర్హులైన రైతులందరికీ అందించాలని, గత ఏడాది నుంచి పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలను సైతం తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రైతు బాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుంటాయని పేర్కొన్న ఆయన రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహకాలు సకాలంలో అందినప్పుడే వ్యవసాయ రంగం బలోపేతం అవుతుందని అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కొనుగోళ్ల ప్రక్రియను అధికారులు బాధ్యతా యుతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చక్రపాణి, ఆయా గ్రామాల సర్పంచులు, డీసీఎంఎస్ ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనేది సహజం

సుగుణమ్మ పోలీసు శాఖకు అందించిన సేవలు అభినందనీయం

సుగుణమ్మను ఘన సన్మానం వీడ్కోలు..!

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, నవంబర్ 5, వార్త దీపిక న్యూస్ :

60 సంవత్సరాల వయోపరిమితి పూర్తి చేసుకుని పదవీ విరమణ పొందుతున్న హోంగార్డు సుగుణమ్మను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఘనంగా సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనేది సహజమని, ఉద్యోగ కాలంలో అందించిన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని అన్నారు. సుగుణమ్మ గత 30 సంవత్సరాలుగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖకు ఉత్తమ సేవలు అందించారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా పోలీసు శాఖ తరఫున సుగుణమ్మకు, ఆమె కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. పదవీ విరమణ అనంతరం ఆమె కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ నరేందర్, ఆర్ఐలు డానియెల్, సురేష్ నాయక్, పదవీ విరమణ పొందుతున్న సుగుణమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మల్గిలో జరిగిన దొంగతనం కేసును ఛేదించిన హద్నూర్ పోలీసులు

నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలింపు

చోరీకి గురైన బంగారం, వెండి ఆభరణాలతో పాటు నగదు స్వాధీనం..!

ఎస్ఐ సుజిత్, సిబ్బందిని అభినందించిన ఎస్పీ పరితోష్ పంకజ్

జహీరాబాద్, నవంబర్ 5, వార్త దీపిక న్యూస్ :

న్యాల్కల్ మండల పరిధిలోని మల్గి గ్రామంలో జరిగిన దొంగతనం కేసును ఛేదించి, నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.వివరాల్లోకి వెళితే మల్గి గ్రామానికి చెందిన ఫిర్యాది అవుటి బసప్ప ఇంట్లో గత సెప్టెంబర్ 20న రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారని, ఇంట్లో నుంచి ఒక జత బంగారు కమ్మలు, మూడు చేతి ఉంగరాలు, రెండు జతల వెండి పట్టగొలుసులు, రెండు కడియాలు, రూ.60 వేలు నగదును దొంగిలించినట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హద్నూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ క్రమంలో ఈ నెల 4న నమ్మదగిన సమాచారం మేరకు మల్గి గ్రామ శివారులో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా వేగంగా ద్విచక్ర వాహనంపై వస్తూ పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తులను వెంబడించి పట్టుకొని, విచారించగా మల్గి గ్రామంలో జరిగిన ఇంటి దొంగతనానికి పాల్పడినట్లు అంగీకరించారు. దొంగతనానికి చెందిన బంగారు, వెండి ఆభరణాలను బీదర్‌లో విక్రయించేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్లుతున్నట్లు వివరించారు. నిందితుడు పవన్, ఎం.డి. హుస్సేన్, గుండప్ప అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న సొమ్మును 7.8 గ్రాముల బంగారు ఆభరణాలు, 13.1 తులాల వెండి ఆభరణాలు, రూ.50వేలు నగదు, దొంగతనం చేసిన స్వాదీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం న్యాయస్థానం ఎదుట హాజరుపరిచినట్లు హద్నూర్ ఎస్ఐ దోమ సుజిత్ తెలిపారు. ఈ కేసు ఛేదనలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ సుజిత్, సిబ్బంది మహేష్, శ్రీకాంత్, రాజశేఖర్, సాయికిరణ్, అశోక్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హుతాత్మ దివాస్..!

సంగారెడ్డి నవంబర్ 5, వార్త దీపిక న్యూస్ :

హుతాత్మ దివాస్ సందర్భంగా దధీచి మహర్షి త్యాగాన్ని, అయోధ్య రామజన్మభూమి ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన కొఠారి సోదరుల స్మృతిని గుర్తుచేసుకుంటూ విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ జిల్లా ఆధ్వర్యంలో కోమల్స్ జనని హాస్పిటల్లో రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రాంత గౌరక్ష ప్రముఖ్ మధురనేని సుభాష్ చందర్, విశ్వహిందూ పరిషత్ ప్రాంత సత్సంగ్ సహప్రముఖ్ మెదక్ విభాగ్ వీఎచ్పీ కార్యదర్శి పొట్టి మల్లేశం, విశ్వహిందూ పరిషద్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్, విశ్వహిందూ పరిషద్ జిల్లా కార్యదర్శి జైరాంరెడ్డి, విశ్వ హిందూ పరిషత్ నగర అధ్యక్షులు గోలి యాదగిరి, బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ భామిని లక్ష్మణ్, భాజపా రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ కొండాపురం జగన్, ప్రకండ సంయోజ్ అఖిల్ రాజ్, కంది సహసంయోకజ్ జగదీశ్, శ్రీహరి బజరంగ్ దళ్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



కాలుష్య కోరల్లో గుండ్ల మాచ్నూర్

గ్రామ ప్రజల అవస్థలు... పట్టించుకొని పిసిబి అధికారులు


పలుమార్లు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం

సంగారెడ్డి నవంబర్ 5, వార్త దీపిక న్యూస్ :

హత్నూర మండల పరిధిలోని గుండ్ల మాచనూరు గ్రామంలో కాలుష్య సమస్యతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో కాలుష్యం కారణంగా ప్రజలు సతమతమవుతున్నప్పటికీ సంబంధిత పీసీబీ (కాలుష్య నియంత్రణ మండలి) అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలుష్య సమస్యను వెంటనే పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న కారణాలను గుర్తించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి గ్రామంలో కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.

నూతన గృహ ప్రవేశ వేడుకలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్





సంగారెడ్డి, నవంబర్ 5, వార్త దీపిక న్యూస్ :

కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో కుమార్ నూతనంగా నిర్మించుకున్న ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుమార్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయు ఆరోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామ సర్పంచ్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను సర్పంచ్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆత్మీయంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సర్పంచ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలు, స్థానిక పరిస్థితులపై నాయకులు చర్చించుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



TGTEL/26/A5513
వార్త దీపిక

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

రూ.10 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు

సీసీ డ్రైన్ పనులకు శ్రీకారం

టిజిఐఐసి మాజీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి, నవంబర్ 5, వార్త దీపిక న్యూస్ :

పట్టణంలోని 13వ, 34వ వార్డుల్లో చేపట్టనున్న డ్రైనేజీ అభివృద్ధి పనులను టీజీఐఐసీ మాజీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. 13వ వార్డులో రూ.10 లక్షలతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆమె శ్రీకారం చుట్టారు. అదేవిధంగా 34వ వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులతో చేపట్టనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్, వైస్ చైర్మన్ షఫీ, కౌన్సిలర్లు వీణా కిరణ్, అన్వర్, మహేష్, శ్రీకాంత్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి, శ్రీధర్, రాజశేఖర్ రెడ్డి, అడ్డూ, మున్నా, రాజు తదితరులు పాల్గొన్నారు.



నీటి ఎద్దడి, తాగునీటి కొరతపై సమీక్ష సమావేశం ఏర్పాటు

నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలి..!

జహీరాబాద్, నవంబర్ 5, వార్త దీపిక న్యూస్ :

నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు, నీటి ఎద్దడి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు అన్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్ డబ్ల్యుఎస్) అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా ఏర్పడే నీటి కొరత, తాగునీటి ఎద్దడి, గ్రామాల్లో నీటి సరఫరా పరిస్థితులు తదితర అంశాలపై చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించి, ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే నీటి సరఫరా పైపులైన్ల మరమ్మతులు, పనిచేయని బోర్లు, నీటి వనరుల పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల నుంచి వచ్చే నీటి సమస్యల ఫిర్యాదులపై వెంటనే స్పందించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మండలాల అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, సంజీవ్ రెడ్డి, నర్సింలు, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం, ఆర్డబ్ల్యుఎస్ శాఖ ఎస్ఇ, డి. ఎఇ.



సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



తాండూర్ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలి-- డాక్టర్ నరేందర్ రాథోడ్

వార్త దీపిక న్యూస్ :

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ గురువారం తాండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, మందుల నిల్వలు, టీకాల కార్యక్రమం, ప్రయోగశాలలు, మందుల రికార్డులు, ఆన్‌లైన్ నమోదు వివరాలను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.జాతీయ ఆరోగ్య మిషన్ సిబ్బంది ధర్నాలో ఉన్న నేపథ్యంలో ప్రజలకు వైద్య సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న వైద్య సిబ్బందితో జాతీయ టీకాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, టీకాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా వ్యాధిగ్రస్తులను గుర్తించడం, నమోదు చేయడం, వివరాలను నిక్షయ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడం, బాధితులకు పౌష్టికాహార కిట్లు అందించడం నిరంతరం కొనసాగించాలని తెలిపారు. గర్భిణుల నమోదు, మాతా శిశు సంరక్షణ, ఆసుపత్రి ప్రసవాలు, అమ్మఒడి, అంబులెన్స్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, గ్రామపంచాయతీ సర్పంచులు, సిబ్బంది సహకారంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ఆసుపత్రిలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని అమలు చేయాలని ఆదేశించారు.ఈ-ఔషధి కార్యక్రమంలో భాగంగా రోజువారీ రోగుల వివరాలు, మందుల నిల్వల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, టెలీ మానస్ ద్వారా మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని తెలిపారు. అసంక్రమిత వ్యాధులు, జీవనశైలి మార్పుల వల్ల వచ్చే అనారోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాల్లో సమమన్వయంతో నిర్వహిస్తూ వంద శాతం లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఝాన్సీ, సీహెచ్ఓ జయ మేరీ, పర్యవేక్షకులు రమాదేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.



రూ.4 లక్షల ఎల్ వేసి అందజేత

ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు

జహీరాబాద్, నవంబర్ 5, వార్త దీపిక న్యూస్ :

మండల పరిధిలోని నిరుపేద కుటుంబాలకు ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.4 లక్షల విలువైన ఎల్ వోసి చెక్కులను శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు లబ్ధిదారుల కుటుంబాలకు అందజేశారు. శేఖపూర్ బేబీ ఆఫ్ షిఫా వసూధ్‌కు రూ.2 లక్షలు, కాశింపూర్ ఇప్పెపల్లి మల్లేశంకు రూ.2 లక్షలు, మొత్తం రూ.4 లక్షల ఎల్ వోసి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ పేద మరియు నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరికీ వైద్యం అందకుండా ఉండకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధి సహాయాన్ని అందిస్తోందని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మండలాల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, నర్సింలు, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం, సర్పంచ్ చేశముద్దీన్,మాజీ సర్పంచ్ చిన్న రెడ్డి, సైఫ్ ఉద్దీన్,ప్రసాద్, ప్రేమ్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రతి బిడ్డ జీవితం అమూల్యమైనది. కలెక్టర్

అప్పుడే పుట్టిన బిడ్డలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యంగా వదిలివేయకండి.

పిల్లలను అనాథలుగా వదిలేయకండి... మీకు మేమున్నాం -- ప్రతి బిడ్డ బాధ్యత ప్రభుత్వానిదే!

పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లకూడదు

పరిస్థితి ఏదైనా కావచ్చు... కానీ

ఆ బిడ్డకు జీవించే హక్కు ఉంది.లిలి

బిడ్డను పెంచలేని పరిస్థితి ఉంటే వెంటనే మహిళా, శిశు సంక్షేమ శాఖను సంప్రదించండి.

శిశువును సురక్షితంగా అప్పగించేందుకు చట్టబద్ధమైన విధానాలను అనుసరించండి.

పిల్లలను అప్పగించే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా (రహస్యంగా) ఉంచడం

బిడ్డను విక్రయించడం లేదా అక్రమంగా ఇతరులకు అప్పగించడం చేయకండి.

ప్రతి బిడ్డకు రక్షణ కల్పించడం మా బాధ్యత.

బిడ్డకు సురక్షితమైన భవిష్యత్తును అందించడంలో భాగస్వాములు అవ్వండి.

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వెల్లడి

వార్త దీపిక న్యూస్ :,

పిల్లల సంరక్షణ పై కలెక్టర్ గురువారం ఒక ప్రకటన మాట్లాడారు సమాజంలోని ప్రతి ఒక్కరికీ, తల్లిదండ్రులకు మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా సూచన చేశారుదమెదక్ జిల్లాలో అనాథగా లేదా అవాంఛితంగా మారిన శిశువులను నడిరోడ్డుపై, చెత్తకుప్పల్లో లేదా నిర్మానుష్య ప్రాంతాల్లో వదిలివేయకుండా, ప్రభుత్వ రక్షణ కేంద్రాలకు అప్పగించాలని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు, సామాజిక ఒత్తిళ్లు, వివాహేతర సంబంధాల కారణంగా పుట్టిన పిల్లలు కావడం లేదా ఇతర వ్యక్తిగత కారణాల వల్ల పిల్లలను పెంచలేని పరిస్థితి ఏర్పడినా, దయచేసి బిడ్డను వదిలివేయడం, రహస్య ప్రదేశాల్లో విడిచిపెట్టడం, చెత్తకుప్పల్లో పడేయడం లేదా ఇతరులకు అక్రమంగా అప్పగించడం వంటి చర్యలకు పాల్పడకండి. అని సూచించారు.తల్లిదండ్రులు లేదా కుటుంబ సభ్యులు బిడ్డను పెంచలేని పరిస్థితుల్లో ఉంటే, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖను సంప్రదించండి. శాఖ తరపున అవసరమైన సహాయం, రక్షణ, సహాయక చర్యలు తీసుకుంటున్నా మన్నారు. వివాహేతర సంబంధాల వల్ల జన్మించిన పిల్లల విషయంలో కూడా ఎటువంటి భయా ందోళనలకు గురికావాల్సిన అవసరం లేదు. తల్లిదండ్రుల వ్యక్తిగత పరిస్థితులు, సామాజిక నేపథ్యం వంటి అంశాలను గౌరవిస్తూ, చట్టబద్ధమైన విధానాల ప్రకారం బిడ్డకు రక్షణ మరియు సంరక్షణ కల్పిస్తాము. సమా చారం గోప్యంగా, గౌరవప్రదంగా నిర్వహిం చేందుకు తగిన చర్యలు తీసుకుంటాము. అని వెల్లడించారు.బిడ్డను పెంచలేని వారు శాఖను సంప్రదిస్తే, చట్టబద్ధమైన ప్రక్రియ ద్వారా శిశు గృహాలు, ప్రత్యేక దత్తత సంస్థలు (SAA) మరియు సంబంధిత బాలల సంరక్షణ వ్యవస్థల ద్వారా అవసరమైన ఏర్పాట్లు చేస్తాము. బిడ్డకు ఆహారం, వసతి, వైద్యం, విద్య, భద్రతతో పాటు భవిష్యత్తులో చట్టబద్ధమైన దత్తత అవకాశాలను కూడా పరిశీలిస్తాము. అని సూచించారు.

పోస్టల్ అడిషనల్ ఇంచార్జీ ఎస్పీగా చలపతి గిరి

సంగారెడ్డి నవంబర్ 5, వార్త దీపిక న్యూస్ :



సంగారెడ్డి డివిజన్ పోస్టల్ అడిషనల్ ఇంచార్జీ ఎస్పీగా ఏ.ఎస్. చలపతి గిరి బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఎస్పీగా పనిచేసిన బి. అంబేద్కర్ రాజు హైదరాబాద్ రీజియన్ కు అసిస్టెంట్ డైరెక్టర్ గా బదిలీపై వెళ్లారు. కేవలం రెండు నెలల పాటు సంగారెడ్డి పోస్టల్ ఎస్పీగా బాధ్యతలు నిర్వహించారు. గతంలో ఇక్కడ సంగారెడ్డి ఏఎస్పీగా పనిచేసిన ఏ. ఎస్. చలపతి గిరి తిరిగి సంగారెడ్డి డివిజన్ కు అడిషనల్ ఇంచార్జీ ఎస్పీగా రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

భద్రాద్రి డి.ఏ.వి హైస్కూల్‌కు రాష్ట్రస్థాయి ఖ్యాతి

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యాధునిక వసతులు.. ఇతర విద్యాలయాలకు ఆదర్శంగా నిలిచిన భద్రాద్రి డి.ఏ.వి

వార్త దీపిక న్యూస్ :



తెలంగాణ జెన్‌కో పరిధిలోని వివిధ డి.ఏ.వి విద్యాలయాలకు చెందిన ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయుల బృందం బుధవారం భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ టౌన్‌షిప్‌లోని డి.ఏ.వి హైస్కూల్‌ను సందర్శించింది. పాఠశాలలో కల్పించిన అత్యాధునిక మౌలిక సదుపాయాలు, విద్యా ప్రమాణాలను పరిశీలించిన బృందం సభ్యులు పాఠశాల అభివృద్ధిపై ప్రశంసల వర్షం కురిపించారు.చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న సారథ్యంలో, ఎస్.ఈ (సివిల్), ఎస్.ఈ (అడ్మిన్) అధికారుల పర్యవేక్షణలో నిర్మించిన అత్యాధునిక పాఠశాల భవనం, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, విశాలమైన క్రీడా ప్రాంగణం, పార్కింగ్ సదుపాయాలను బృందం సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశస్థాయిలోని ప్రముఖ కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని రీతిలో భద్రాద్రి డి.ఏ.వి హైస్కూల్‌లో మౌలిక సదుపాయాలు, బోధనా విధానాలు ఉండటం అభినందనీయమని పేర్కొన్నారు. ఇక్కడి విద్యా వాతావరణం, సదుపాయాలు ఇతర డి.ఏ.వి విద్యాలయాలకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచి సీబీఎస్ఈ సిలబస్ అమలులోకి రానున్న నేపథ్యంలో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందిపుచ్చుకునే గొప్ప అవకాశం లభించనుందని, ఉద్యోగుల పిల్లలు అదృష్టవంతులని అభిప్రాయపడ్డారు.అనంతరం పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేసిన చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న ని బృంద సభ్యులు ఘనంగా సన్మానించి అభినందించారు. విద్యారంగ అభివృద్ధికి అధికారుల సహకారం, దూరదృష్టి ఎంతగానో దోహదపడతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984